REG. No M. 2185 REG No N45

The First Telugu Bi weekly in Andra Desa, The only Telugu News Paper for H. E. H. The Nizam's Dominions

గోలకొండపత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు—దక్కన్

107162

GOLAKONDA PATRIKA HYDERABAD Dn

సంపుటము ౫ } ప్రమోదూతనామ సంవత్సర పుష్య శు॥ ౪ బుధవారము 24—12—30 { సంచిక ౬౭

గోలకొండపత్రిక
ప్రమోదూత నామ సం॥ పుష్య శు॥
బుధవారము

నూతన రాజప్రతినిధి

ఇర్విన్ ప్రభువుగారి పిమ్మట విల్లింగ్డన్ ప్రభువు భారతదేశపు రాజప్రతినిధిగ నియమింప బడుదురని ప్రభుత్వ రీత్యా ప్రకటింప బడినది. రాబోవు నూతన మాసముల నుండి ఈపదవి కేరాజకీయవేత్త అర్హుడోయని దేశీయ, విదేశీయ పత్రికలలో చర్చలు జరిగెను. గోషెను ప్రభువు, సాంకే ప్రభువు, జెట్లెండు ప్రభువు మున్నగు పేర్లు సూచించబడెను. వారము రోజులకుముందు ప్రధాన మంత్రులగు రామ్సే మెక్డొనాల్డుగారే ఈ పదవి నధిష్టించెదరని వదంతులు బయలు దేరెను. తుదకు బొంబాయి, మద్రాసు, రాష్ట్రములకు గవర్నరులుగనుండి నట్టియు, కనడా గవర్నరు జనరలుగ నున్నట్టియు, విల్లింగ్డన్ ప్రభువుగారే నియమింప బడిరి.

విల్లింగ్డన్ ప్రభువుగారి నియామకమును గూర్చి పలువురు పలు విధములగ అభిప్రాయపడు చున్నారు. రెండు రాష్ట్రములకు గవర్నరులుగ నుండినట్టి వారిని వైస్రాయిగ నియమింప రాదని కొందరి అభిప్రాయము. వీరు ౬౪ సంవత్సరముల వయస్సునందు అనేక బాధ్యతలతో కూడికొనిన గవర్నరు జనరలు పదవిని నిర్వహించ గలరాయని కొందరు సందేహపడు చున్నారు. ఎవరను సూచించనట్టి విల్లింగ్డన్ ప్రభువు నియామకమునకు భారతదేశము లోని పలువురు ప్రముఖులు అశ్చర్యపోవుచున్నారు. శాస్త్రి, చింతామణి, మహమ్మద్ షఫీ, సప్రూ, రామస్వామి అయ్యరు, గార్లు దీనికి సంతుష్టులైయున్నట్లు లండను వార్తల వలన తెలియుచున్నది.

రాజప్రతినిధిగ నియమింపబడువారి స్వాభిప్రాయము లెట్టివైయున్నను, వారి పదవి నధిష్ఠించిన పిమ్మట ప్రభుత్వ విధానమునకు లోబడ వలసివచ్చు చున్నది. న్యాయశీలురని పేరొందిన రీడింగు ప్రభువు లా ఆర్డరుల పేర నిర్బంధములను కలిగించలేదా? వ్యవసాయాభివృద్ధి పరచెదరనియు సౌమ్య స్వభావులనియు, ప్రఖ్యాతి బడసిన ఇర్విన్ ప్రభువుగారు ఆర్డినెన్సుల అమలునందుంచలేదా? ఇర్విన్ ప్రభువుగారి స్వభావము తెలిసిన వారిట్టి నిరంకుశ చట్టములు ప్రవేశపెట్టుటకును, పోలీసు వారు లాఠీ ప్రయోగించుటకును, వీరెన్నటికిని కారకులు గారని నిస్సందేహముగ చెప్పగలరు. ప్రభుత్వ విధానము మారనంత వరకీపదవిపై నెవరు నియమింపబడినను దేశమునకు లాభముండజాలదు.

స్థానిక వార్తలు

ప్లేగు రిపోర్టు

బహమన్ మాసం ౧౪ వ తేదిని హైద్రాబాదు నగరములో మొత్తము ౧౫౧ మంది వ్యాధిగ్రస్తులై [illegible] గురు మరణించిరి. వ్యాధి ప్రారంభమైన నాటినుండి ౧౪౩౧ మంది వ్యాధిగ్రస్తులై ౧౧౭౮ గురు మరణించిరి. జిల్లా క్యాంపుల లో ౧౪౫౭ మంది యున్నారు.

సికింద్రాబాదులో డిసెంబరు ౨౦ తేది వరకు [illegible] ౨౯ గురు వ్యాధిగ్రస్తులై ౧౯ గురు మరణించిరి. వ్యాధి ప్రారంభమైననాటి నుండి మొత్తం ౫౫౫ గురు వ్యాధిగ్రస్తులై ౪౭౫ గురు మరణించిరి.

బ్రిటీషు తపాల ప్రకటన

౧౯౩౦ సం॥ర జనవరి ౧ వ తేదిని డిబట్వాడా చేయుటకై చేరిన వాల్యూపేబిల్ ఉత్తరములను పార్సెలులను బుక్ పాకెటులను రిజిష్టరు వార్తా పత్రికలను ఎవరు తీసికొనిపోనిచో వారికి ఇంటిమేషన్ యిచ్చిన తేదినుండి మూడు రోజులవరకు పోస్టాఫీసులో నుంచబడును, ఈ లోపల తీసికొనకున్నచో వాటిని పంపిన వారికి వాపసు చేయబడును. చిరునామా వారిచే అర్టికల్ [Article] ను నియమిత కాలములో పోస్టాఫీసులో నుంచవలెనని ప్రత్యేకముగ [illegible] కోరిన వారి ఉత్తరములు ఇంటిమేషన్ యిచ్చిన తేదినుండి ౧౦ రోజులవరకు నుంచబడును. ఇంటిమేషన్ యిచ్చిన తేదినుండి [illegible] రోజు ఆదివారము లేక సెలవుదినము అయినచో పోస్టాఫీసు తెరచిన రోజున [illegible] డెలివరీ ఇవ్వబడును.

వితంతూద్వాహ చట్టు శాసనముపై చర్చ

రేపు (గురువారము) సాయంత్రము ౭ గంటలకు వివేకవర్ధిని థియేటరులో ఈ చట్టశాసనము యొక్క ఆవశ్యకతను గూర్చి [illegible] పండితులు చర్చించెదరు.

స్వాతంత్ర్య దినోత్సవము

ఆదివారమునాడు నిజాము రాష్ట్ర స్వాతంత్ర్య దినోత్సవము సుల్తాను బజారు హెడ్ క్వార్టర్సు [illegible] జరిగెను. సాయంత్రము [illegible] గారి అధ్యక్షతక్రింద బహిరంగ సభ సమావేశమయ్యెను. ఇంకను అనేకులు [illegible] బహమను గారు [illegible] ఉపన్యసించిరి. [illegible] స్వాతంత్ర్యము ప్రకటించిరో, దానికి కారణము లేవియో వివరించిరి.

కృష్ణా పత్రిక

ప్రెస్ ఆర్డినెన్సు వలన అంతరించిన కృష్ణా పత్రిక శ్రీయుత కోట సుబ్బారావుగారిసంపాదకత్వమున ఈనెల ౧౩ వ తేదినుండి మరల వెడలుచున్నదని తెలుపుటకెంతయు సంతసించు చున్నాము. ఆంధ్రపత్రికలకు జననియగు కృష్ణాపత్రికను, ప్రస్తుతము కీర్తి ననుభవించుచున్న పత్రిక్సృత్రికా సంపాదకులగు ముట్నూరి కృష్ణారావుగారి యొక్క గని వ్యక్తి లేదని చెప్పుట అతిశయోక్తి కాదు. ఇప్పుడు పత్రికను నిర్వహించుచున్న సంపాదకులు కూడ పూర్వసంపాదకులులేనికొఱత దీర్చుచున్నారు. ఇందులకు వీరెంతయు ప్రశంసాపాత్రులు. పూర్వమువలె ఆంధ్రపత్రికా రాజమునకు సహాయము నొసర్చెదరని నమ్ముచున్నాము.

ఇంగ్లాండుకు ప్రయాణము

నవాబు [illegible] బహదూరు [illegible] మీరు ఆక్బరలీఖాన్ బహదూరు [illegible] విద్యాభ్యాసమునకై ఇంగ్లాండుకేగిరి.

గస్తీని రద్దుచేయుటకై కోరిన తీర్మానం

బహిరంగ సభలకు నిర్బంధము కలిగియుండ [illegible] గస్తీని రద్దుచేయుటకై కోరుటకుగాను బహమన్ ౧౩ వ తేదిన జరిగిన సభలో చెయబడి తీర్మానము ప్రభుత్వ సన్నిధికి [illegible] పోలీసు [illegible] ప్రస్తుతము ప్రభుత్వపరిశీలనలో నున్నట్లు తెలియు చున్నది.

పౌరాణిక సభ

[illegible] ౧౩ గంటలకు [illegible] ప్రభుత్వ [illegible] గారు అధ్యక్షులుగ [illegible] పౌరాణిక సభ జరిగెను. అందు [illegible] అబ్దుల్ [illegible] సా॥ [illegible] వారు [illegible] సోదర విఖ్యాత వ్యాఖ్యానములు [illegible] విచారమును వెలిబుచ్చిరి [illegible] నుంచుటకు తీర్మానింపబడెను.

నాంపల్లి జనానా శాల

ఈ శాలయొక్క [illegible] బహుమాన ప్రదానోత్సవము డిసెంబరు ౧౫ వ తేదిన [illegible] అధ్యక్షతన [illegible] గారి యాజమాన్యమున జరిగెను. విద్యార్థినులచే [illegible] ప్రదర్శనములు జరిగినవి [illegible] సంగీతములోను గెలుపొందినవారికి [illegible] బహుమానము లొసంగబడినవి.

నిజాం గెజెట్ పత్రిక

నిజాం గెజెట్ అను [illegible] పత్రిక యొక్క [illegible] ప్రభుత్వము [illegible] రద్దు చేసెను.

టస్కర్ గారి వేతనము

భూమ్యాదాయ [illegible] శాఖల తాత్కాలిక మంత్రి అగు టి. జె. టస్కరు గారికి ఈ పదవి [illegible] నిచ్చుటకు ప్రభుత్వమంగీకరించినది.

పేష్కారీ గ్రామముల కేసుల విచారణ

[illegible] జాగీరులతో చేరియున్న [illegible] గ్రామముల [illegible] విచారించుటకు [illegible] విచారించుటకు ప్రభుత్వము వారంగీకరించిరి.

సమూహ్యాపక సభ

విఖ్యాత [illegible] మహమ్మదు అలీ సా॥ గారి [illegible] ఆదివారము [illegible] హైద్రాబాదు [illegible] సభ జరిగెను. పండిత కేశవరావుగారును, [illegible] ప్రధాన వ్యాఖ్యాతలుగ నవాబు మిర్జా [illegible] బహదూరు [illegible] సా॥ [illegible] విచారము [illegible] ఆవాడు [illegible] ౧ గంట వరకు మౌనివేయబడెను [illegible] కూడ [illegible] గంటల మూయబడెను.

పంజాబు గవర్నరు గాయపడుట

డిసెంబరు ౨౩ వ తేదిన పంజాబు విశ్వవిద్యాలయ పట్టపదానోత్సవము జరిగెను. గవర్నరు గారు హాలునుండి వెడలుచుండ ఒకవిద్యార్థి వారిపై ఆరుసార్లు తుపాకి కాల్చెను. పోలీసువారు ఆవిద్యార్థిని, మరియొక విద్యార్థిని పట్టుకొనిరి. వారివద్ద ఒక రివాల్వరును, తోటాలును, చిన్నకత్తియు, నుండెను. గవర్నరుగారికి రెండుగుండ్లు తగిలినవి. ఇద్దరు పోలీసు అధికారులకును, ఒక లేడీడాక్టరు కును, కూడగాయములు తగిలినవి.

ఎరవాడ జైలులోని సత్యాగ్రహుల నిరశనదీక్ష

సత్యాగ్రహ వార్తలు

మాలవ్యాగారు

లాహోరు సెంట్రల్ జైలునుండి విడుదల అయినతర్వాత పండిత మాలవ్యాగారు ఆరోగ్యము పొందుచున్నారు

అబుల్‌కలాం అజాదు సా॥

వీరి పాదములు వాచినవి వ్యాధిగ్రస్తులై వీరిప్పుడు మీరటు జైలునందే యున్నారు.

ఢిల్లీజైలులో నిరశనదీక్ష

ఇటీవల [illegible] శిక్షింపబడిన [illegible] స్త్రీలు [illegible] దరఖాస్తు [illegible] తెలియుచున్నది

రామదాసు గాంధీ అరెస్టు

మహాత్ముని కుమారుడగు రామదాసు గాంధీగారు [illegible] అరెస్టు చేయబడిరి

సాధారణఖైదీలవలె [illegible]

ఢిల్లీ [illegible] దినములలో సామాజిక [illegible] పికెటింగు చేసినందున అరెస్టు చేయబడిన [illegible] మంది స్త్రీలలో [illegible] తేదిన [illegible] విధించబడిన [illegible] విడిచిపెట్టిరి

[illegible] పోలీసువారు [illegible] యూరోపియను [illegible] ప్రయోగించి [illegible] స్వల్పగాయములు తగిలినవి [illegible] పోలీసువారు ప్రథమ [illegible] మొజిస్ట్రేటుకు [illegible] పంపబడిరి

సేన్‌గుప్తగారి ఆరోగ్యము

సేన్‌గుప్తగారు ఢిల్లీలో శిక్ష అనుభవించుచున్నారు. [illegible] రక్తపోటుచే బాధపడుచున్నారు. వీరి చిన్న కుమారుడగు అనిలసేన్ గుప్తగారు ఢిల్లీకి వెడలిరని [illegible] వ్రాయుచున్నది

ఎరవాడ జైలు ఖైదీల నిరశనవ్రతము

మంచిభోజనము ఇచ్చుట లేదని ౧౫౦ మంది సత్యాగ్రహులు నిరశనదీక్షబూనిరి

నారాయణ కాంబ్లే, ఎ. బి. కోట్ రేగార్లు డిసెంబరు ౨౦ తేదిన ఎరవాడ జైలునుంచి విడుదల చేయబడిరి. ఆ జైలునందలి ౧౫౦ మంది సత్యాగ్రహ ఖైదీలు నిరాహార వ్రతము బూనిరనియు, రాజకీయ ఖైదీలకు మంచి భోజనమిడకుండుటయే దీనికి కారణమనియు, రోగులకు కూడ జైలుడాక్టరులు శ్రద్ధతో చికిత్స చేయరనియు, కనుక [illegible] శిరోబాధకు ఐడిన్ (Iodine) [illegible] డాక్టరులు చెప్పుదురనియు, జ్వరమువచ్చిన క్వినైన్ [illegible] వీరు తెలిపిరి

౧౦ మాది మాత్రికము.

సత్యాగ్రహ ఖైదీలు ౧౦ నుండి మాత్రికము [illegible] బాగుగ లేదని [illegible] దీక్ష వహించి

వివిధవార్తలు

అగ్నిపర్వతము బ్రద్దలగుట

జావాలో అగ్నిపర్వతము బ్రద్దలగుటచే ౫౦ మంది మరణించిరి. ఇది [illegible] గ్రామములవారు పారిపోవుచున్నారు.

రవీంద్ర కవీంద్రుడు

రవీంద్రనాథ టాగూరుగారు అమెరికానుండి లండను నగరమునకు ఈ నెల [illegible] తేదిన వచ్చిరి. వీరికి [illegible] ఆరోగ్యము కలుగుచున్నది. లండను నగరములో జనవరి [illegible]

మహమ్మదలీ సా॥

లండను నగరములోనున్న వీరికి [illegible] రౌండుటేబిల్ సభకు [illegible] ప్రమాదస్థితిలో [illegible]

తిరువాన్కూరు కాంగ్రెసు

తిరువాన్కూరు రాజకీయ మహాసభవారు అఖిలభారత [illegible] మహాసభకు [illegible] తీర్మానించిరి

పైరుల దోచుకొనుట

బెరారు రాష్ట్రములోని బుల్డానా జిల్లాలో [illegible] సాహుకారుల [illegible] దోచుకొనుటకై [illegible] ధాన్యమును బయటు [illegible] గ్రామములు విడిచి పోవుచున్నారు.

పునర్వివాహ కన్యకావశ్యకత

స్వరూపవతియు విద్యావైదుష్యములు గలిగినదియు, ఉత్తమ [illegible] గల [illegible] కాపువారి కన్య పునర్వివాహమునకు కావలయును. వరుడు రాజకీయోద్యోగి నెలకు రాబడి (100) అగు యువకుడు ప్రాయము (25) [illegible] క్రిందివిలాసమునకు వ్రాసి తెలుసుకొనుడు

బొల్‌రెడ్డి నం॥ (31४) మలకపేట

హైదరాబాదు (దక్కన్)

షోలాపూరు నిందితులు

షోలాపూరు కల్లోలముల సందర్భమున [illegible] విధింపబడిన నలుగురికి ఈ తీర్పును తగ్గించుటకై వైస్రాయిగారు క్షమాపణ దయచేయవలయునని కోరుచు [illegible] విన్నవించుటకై [illegible] ఆలోచించుచున్నారట.

"న్యూస్ ఆఫ్ ఇండియా"

[illegible] ఇది "న్యూస్ ఆఫ్ ఇండియా" అను ఆంగ్ల వారపత్రిక [illegible] ప్రకటించబడును,

ముద్రణా స్వాతంత్ర్యము

[illegible] వార్తాపత్రికల [illegible] డిసెంబరు ౨౦ తేదిన జరిగెను [illegible] బొంబాయి [illegible] ముద్రణా స్వాతంత్ర్య నిరోధమునకు గాను క్రిమినల్ లా సవరణ చట్టము [illegible] భారతదేశము నందలి అన్ని [illegible] తీర్మానింపబడెను

నారనియు, జైలు సూపరింటెండు ఖైదీలను కలసి మాట్లాడెననియు, అందుచే డిసెంబరు ౨౦ తేదిరాత్రి నగము మంది భుజించిరనియు, మిగిలినవారుకూడ భోజనము చేయుటకు సమ్మతించిరనియు, అనేపి యేటను [illegible] వలన తెలియుచున్నది.

రౌండుటేబిలుసభ విఫలమయ్యెనా?

ఈ సభ జనవరి నెల ౧౯వ తేదిన విరమించి మే నెలలో జరిపెదరట

తుదకు కాంగ్రెసు వారు చెప్పినదే నిజమయ్యెను.

రౌండు టేబిలు మహాసభ పూర్తిగ విఫలమైనదనియు, దీనిని భూస్థాపితము చేయవలసినదనియు [illegible] నిర్ణయింపబడవలసి యున్నదనియు, లండన్ వార్తలవలన తెలియుచున్నది. ఈ సభయందు పాల్గొనిన అన్ని పక్షముల [illegible] సభవలన నేమియు లాభము కలుగదని బోధపడినదట [illegible] జరుగుచున్న ఉపసంఘముల సమావేశము ౧౯౩౧ సం॥ర జనవరి ౧౯వ తేదివరకిప్పటివలెనే జరుగనిచ్చి అటు పిమ్మట మే నెల వరకు వాయిదా వేయ [illegible] ప్రభుత్వమువారు తలంచుచున్నారట. సభ విఫలమైనట్లు భారతీయులకును, ఇతర దేశముల వారికిని, తెలియకుండ చేయవలయుననియు, ఇందుకుగాను రాజకీయ ఖైదీలో [illegible] విడుదల చేయవలయుననియు [illegible] ప్రభుత్వమునకు [illegible] రాజ్యాంగ విధానమును సూచించి దానిని పార్లమెంటుచే చట్టముగా జేయించుటకు ప్రయత్నించవలయుననియు, బ్రిటిషు ఇండియా మహమ్మదీయేతర ప్రతినిధులు కోరుచున్నారట

క్రిస్మసు పండుగలు ముగియువరకు ఉపసంఘములు పని ప్రారంభము చేయవు. జనవరి నెలలోగూడ పర్యవసానమేమియు లేనందున మే నెలలో సభలు జరుపబడునని తెలియుచున్నది

నూతన రాజప్రతినిధి

విల్లింగ్డన్ ప్రభువు నియమింపబడిరి.

ఇర్విన్ ప్రభువుగారి అనంతరము విల్లింగ్డన్ ప్రభువుగారు ఇండియాకు [illegible] జనరలుగా వైస్రాయిగా నియమింపబడునని బ్రిటిషు ప్రభుత్వమువారు డిసెంబరు ౧౯వ తేదిన ప్రకటించిరి.

విల్లింగ్డన్ ప్రభువుగారి వయస్సిప్పుడు [illegible] సంవత్సరములు. భారతదేశ సేవకై వీరు మూడవసారి రానున్నారు. వీరు [illegible] నుండి [illegible] వరకు బొంబాయి గవర్నరులుగను, [illegible] నుండి [illegible] వరకు మద్రాసు గవర్నరులుగను ఉండిరి

[illegible] సంవత్సరమున ఫ్రీమెన్ థామస్‌గారు (ఇది అప్పటిపేరు) కామన్సుసభలో చేరిరి. ఆసంవత్సరమే ప్రభువుగా చేయబడిరి. అప్పటినుండి విల్లింగ్డన్ ప్రభువులైరి. [illegible] నుండి [illegible] వరకు [illegible] పార్లమెంటు వ్యవహారములయందు అనుభవము సంపాదించిన పిమ్మట [illegible] బొంబాయి గవర్నరులుగ వచ్చిరి.

[illegible] నుండి స్వాతంత్ర్యము [illegible] కెనడా గవర్నరు జనరలుగ నియమింపబడిరి.

మహమ్మదీయపాలనమున గోహత్య

(కోటమర్తి నాగేశ్వర శర్మగారు)

హిందూదేశము తురుష్కపాలనమున నున్నకాలమున మహమ్మదీయ ప్రభువులు దేశమునేలి పాలించినదియు; ముఖ్యముగ గోహత్యవిషయమున వారెట్టి చట్టముల నేర్పాటు చేసినదియు మనలో ననేకులకు తెలియదనుట వింతవిషయము కాదు. చారిత్ర విమర్శకులకుఁ దక్క తదితరులకీ విషయము బొత్తిగ తెలియకుండుటయేగాక కొన్ని యపోహలుగూడ వారియందు వ్యాపించి యున్నవనుట శోచనీయము. మహమ్మదీయ భూపాలురు గోహత్యను ప్రోత్సహించిరనెడు దురభిప్రాయము మనలో పెక్కుమందికిఁ గలదు. కాని మనవిషయమున నిష్పక్షపాత బుద్ధితో విమర్శించిన హిందూమతమునందు మహమ్మదీయ ప్రభువుల్లలో పెక్కుమందికిఁగల సదభిప్రాయము వెల్లడి కాకమానదు. మహమ్మదీయులు సమస్త దేశాధిపత్యము వహించి నప్పుడుకూడ హైందవుల కొనిసల గతిజూడక సమాన గౌరవముతోడఁ జూచిరని చెప్పుట కాన్నాటి హైందవ ప్రధాన వర్గమొక సాక్ష్యము. మహమ్మదీయ రాజకీయ వర్గమునందీ హిందువులు కూడనున్నతమ స్థానము వహించిరని చారిత్రిక పరిశోధన వలన సుబోధమగు చున్నది. ప్రస్తుతము మనవ్యాసమునకు ముఖ్యాంశము గోహత్యయగుటచే నానాటి మహమ్మదీయ నరపాలురగు [illegible] చర్యముల ప్రస్తుత విషయమును గమనింతము. మహమ్మదీయ పాలనారంభము నండియు గోహత్యా విషయమున పన్నుకలదు. ఈపన్ను దుర్భరముగ నుండెడిది. ఆకారణమున ఫిరోజిషా కాలమున [illegible] పన్నును తీసివేయుఁడని మొఱ పెట్టుకొనిరట. కాని ఈపన్ను వేయుటకు గలకారణములుగాని తదితర వివరములు గాని హిందూదేశ చరిత్రమునందు కానరాలేదు. నాయూహయందీ పన్ను గోహత్యా నివారణార్థమే వేయబడినట్లు కాన్పించు చున్నది. వారిట్టి సుంకముల విధించి దీనిని నిరోధింప సమకట్టుట కంటె కఠినముగ నొక్క శాసన మొనరించియుండిన నెంతయోసమంజసముగ నుండెడిది. "లేని బావకన్న గుడ్డి బావ మేలుగు" ఈ సుంకమునకు "జజారీ" యనిపేరు. మహమ్మదు షాతొగ్లకు కాలమున రాజమందిరమున గోమాంస భక్షణ మున్నట్లుల కాన్పింపదు. ఫిరోజిషా యనంతరమీ పన్ను తిరిగి యములులోనికి దీసికొని రాబడినది. అక్బరు పాలనమున గోహత్య పూర్తిగ నిషేధింప బడినది. ఆకారణమున సుంకముపుటవసరమే లేకపోయినది. అక్బరు నిర్మించిన శాసనమాతని యనంతర మాఱ్యావర్తమేలిన తురుష్కులు నిర్మూలించలేదు. అక్బరు కుమారుడగు జహాంగీరు తండ్రి శాసనమును నడుపుచుటయేగాక గురువారము ఆదివారముల యందు జంతువులనుకూడ వధింపరాదనియు వేటాడకూడదనియు శాసించెను.

[illegible] మొగలు ప్రభువు (ఇతనినరి యగు నామము [illegible] రాజ్యముచేసి యంత కాలము స్వమతము నందువలె హిందూమతము [illegible] గౌరవముల

కుమారునకు ఆగమ్యకలుగ నుండునట్లు చూచెను. తన మరణకాలమున నొకరహస్యపు "మరణశాసనము" వ్రాసి కుమారుడగు హుమాయూనున కొసంగెను. అశాసనము మనము పఠించువచో బాబరునకు గల హిందూమత గౌరవము వెల్లడియగును. అతడా శాసనమున సర్వమత సమత్వము చూపుచు గోహత్యా నివారణము ప్రత్యేకముగ జూపెను. ఈ మరణశాసనము నేటికిని భూపాల్ (భూపాళము) స్టేట్ గ్రంథాలయమున గలదట. ఆ మరణశాసన సారాంశము నేనిక్రింద నుదాహరించుచున్నాడను —

కుమారా! హిందూదేశమున వివిధమతముల వారుకలరు. పరమాత్మని యనుగ్రహమున నీకీ రాజ్యాధిపత్యము చేకూరినది. కావున నీ మనము నందును మతద్వేషమ్ములకు తావొసంగక సమస్త మతముల యందును గౌరవబుద్ధి కలిగినిష్పాక్షికముగఁ బ్రవర్తింపుము. ముఖ్యముగ గోహత్యను నిర్మూలింపుము. గోహత్యా నివారణమున హిందువులు విశ్వాసపూరిత హృదయమున నీయాజ్ఞాబద్ధులగుదురు. (మతవిషయమున, రాజకీయముగ బాబరు కుమారుని మనసున కెక్కఁజేసెను) ఏమతస్థుల దేవస్థానములను నిర్మూలింపకుము. సంతతము న్యాయాభిలాషివై మెలఁగిన పాలితపాలకుల కన్యోన్యమైత్రి కలిగి దేశము శాంతియుతముగ నుండును. ఇస్లాము మత ప్రచారము దౌర్జన్యమునగాక ప్రేమచే నిరాఘాటముగ జరుగును.

ఈ శాసన సారాంశము వలన మహమ్మదీయ ప్రభువులు గోహత్యా నివారణమున నెంతశ్రద్ధ వహించినదియు వారికి గలసర్వ మతసమాన శీలమును తెల్లమగు చున్నవి.

దీర్ఘ విమర్శనా విదూరులును స్వార్థపరాయణులును నగు నొకరిద్దరు ధర్మదూరముగ నడచినంత మాత్రమున మహమ్మదీయ పరిపాలనము హిందూజన కంటకముగ నుండెడిదని మనము భావరాదు. రాజ్యపాలనమున నొకటి రెండులోపములుండుగాక "ఏకో హి దోష గుణ సన్నిపాతే నిమజ్జతీం దోః కిరణేష్వి వాఙ్కః" అని కాళిదాస సూక్తియ ప్రామాణ్యము?

ఈ వ్యాసమువలన మహమ్మదీయ పాలనమున గోహత్యనివారింప బడుటకు వారుతగుకృషిఁ జేసిరని తేటపడు చున్నదిగదా. అంతియగాక మహమ్మదీయ రాజులు హిందువుల సమబుద్ధితో బరికించు, దీపావళి, దసరా మున్నగు పండుగలకు హిందువులఁ దమ దర్బారున కాహ్వానించువారు. జహాంగీరు దర్బారున కొక యాంగ్లేయ రాయబారి వచ్చి జహాంగీరు సరసనొక యున్నతాసనమున [illegible] చేలుఁడగు నొకయోగి కూర్చుండి మాటలాడుచుండుట గాంచెనట. జహాంగీరా యోగిని "[illegible]" యని సంబోధించెనట! జౌరా! ప్రాజ్ఞుల కన్యమత ద్వేషముండునా? ఉదారశీలురకు సర్వమత సమత్వముగు పాలతోడఁబెట్టినదిగదా! పాఠక మహాశయులారా! మనసుఁగలయటు [illegible] నాఁడు మహమ్మదీయ పాలనమున గల సుగుణముల గాంచిండి పఠింపుడు. మరియొక వ్యాసమున మహమ్మదీయ పాలనమున దేశమెట్టి సుఖముల ననుభవించెనో కొంతచర్చింతును.

జాబులు

ఆంధ్ర యువజన మహాసభ

(౧)

రాబోవు [illegible] నెలలో దేవరకొండ తాలూకాలో ఆంధ్ర మహాసభ ద్వితీయ సమావేశము జరుగు నని తెలియుచున్నది. అట్టి సమావేశములో నెన్నియో ఉపసమావేశములు జరుగును. వీనిలో ఆంధ్ర యువజన మహాసభ కూడ చేరియున్నది. కాని గత ఆంధ్ర మహాసభలలో ని సమావేశము జరుగకపోవుటచే ఆంధ్ర యువజనులలో నొక విధమగు నిరాశ గలిగినది. ప్రస్తుతకాలమున ప్రపంచమునకు ముఖ్యముగ నైజాం రాష్ట్రమునకు యువకుల అభివృద్ధియే కావలసియున్నది. కావున యువజన స్థాయి సంఘ కార్యదర్శిగారికిని ఆంధ్ర మహాసభ కార్యదర్శిగారికిని విజ్ఞప్తి చేయుచు ఈ సభా సమావేశ జరుపుటకు యోచించుచున్నాను. ఇంతేగాక దీనివిషయమై యువకుల సహాయ సహకారము ప్రయత్నించెదరని ప్రార్థించుచున్నాను. [ఆంధ్ర యువకుడు]

(౨)

ఇటీవల పలువురు మిత్రులు నాతో ఆంధ్ర యువజన సమావేశమును గురించి ప్రస్తావించిరి. ప్రతివారికి జవాబు పంపుట దుస్తరమని యెంచి పత్రికద్వారా నా యభిప్రాయము వెల్లడించ సమకట్టితిని.

నామిత్రులలో నొకరగు శ్రీ మిరియాల నారాయణ గుప్త గారును మధిరయందు యువజన సమావేశము చేసిన బాగుండునని సెలవిచ్చిరి. అందులకగు ఖర్చులకూడ భరించెదమనిరి. వారి ఔదార్యమును మెచ్చుకొనియాడు చున్నాను.

ఆంధ్ర మహాసభ ఈ రాష్ట్రాంధ్రులకై యేర్పాటు చేయబడియున్నది. ఇందు స్త్రీలు పురుషులు వృద్ధులు యువకులు అందరును పాల్గొనవచ్చును. కావున యువకులగు వారు ఆంధ్ర మహాసభనే, తమదిగ భావించి ఉత్సాహముతో నీమహాసభనే జయప్రదము గావింప ప్రార్థితులు.

సి. ఎస్. నాయుడు

ఆంధ్రోన్నత పాఠశాల

ఆంధ్రోన్నత పాఠశాలను స్థాపించుటకై శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డిగారు గోలకొండ పత్రికయందు దేశీయుల తమతమ యభిప్రాయములను తెలుపగోరియున్నారు. శ్రీమాన్ [illegible] కపురులను శ్రీయుత వి. కాశీశ్వరరావు గారును తమయమూల్య ప్రాయములను వెల్లడించియున్నారు. నేనుకూడా నాకు దోచిన విషయములను ౧౬—౧—౩౦ తేదీ గల గోలకొండ [౭౫] సంచికలో విన్నవించి యున్నాడను. విద్యావిహీనులైయున్న రాష్ట్రీయాంధ్ర సంతానములకే పాఠశాల మిగుల లాభకారియై యుండగలదు. మాతృభాషాభిమానము కలిగిన ఆంధ్ర సోదర సోదరీమణులెల్లరు పాఠశాలను స్థాపించుటకై తగు సహాయ మొనర్చుటయేగాక మిక్కిలి పట్టుదలతో కృషిచేయునట్టి శ్రీ ప్రతాపరెడ్డి గారి యున్నతాశయము కార్యరూపమును దాల్చుటకై ప్రార్థింపబడుచున్నారు.

కాశీమేల రామకృష్ణారావు

యువజన గ్రంథాలయము జనగామ

ఈ గ్రంథాలయముపై దృష్టి యెవ్వరికిని ప్రసరింప లేదు. నామావశిష్టముగ నున్నది. ఈ మధ్య డాక్టరు నరసింహారావుగారు గ్రామాంతరమున నుండుట ఇదివరకున్నట్లు లేదు. ఒక్కరును బాధ్యతవహించి గ్రంథములు విచ్చి పుచ్చుకొనువారు కనుపించరు. తీసికొనిన గ్రంథములైన నెవ్వరు వెళ్లి అడిగినను తప్పక యియ్యనివారికెంత విద్యార్థిమానము గలదో యోచించవచ్చును. కార్యకారకులున్నను డాక్టరుగారే చందాలు వసూలు చేయుచుండెను. ఇదిగాక [illegible] పట్టణవాసులు పురిగొల్పికొని అభివృద్ధి పొందజాలదు. కనుక ప్రముఖులీ విషయమున శ్రద్ధ వహించవలయునని కోరుచున్నాను.

(ఒక దేశాభిమాని)

గ్రామసమాచారములు

పాల్వంచ సంస్థానము

[స్వకీయ విలేఖరి]

కాలస్థితి

చలి మంచు విస్తారముగా నున్నది వరికోతలు పూర్తియైనవి ఈమధ్య కురిసిన వర్షములకు తక్కువ పైరులు ౧౫౦ పంట మాత్రమే పండునని రైతులు తలంచుచున్నారు జ్వర బాధ తక్కువగా నున్నది

వర్తకము

ఈయేడు ప్రత్తి ప్రవేశించినదనే చెప్పవచ్చును ధాన్యమునకు ధరలేదు దిగువ పట్టణములు పెట్టుబడి పెట్టుటలేదు పత్తి ఎక్కువగా పెరుగుటలేదు రకములు కట్టు విషయములో రైతులు చాల యిబ్బంది పడుచున్నారు

ఖాల్సా తహశ్శీలుదారు గారు

వీరిప్పుడు క్రొత్తగా నియమింపబడిరి పంట తరుణమున గ్రామాదులలోకి జారా వెడలియున్నారు ప్రజల కష్టసుఖములను స్వయముగా విచారించుచున్నారు విద్యావంతులును, శాంతి స్వభావులు ప్రజాహిత కార్య తత్పరులగు ఆంధ్రులకుట ప్రశంసనీయము

కుక్కునూరు

తమ జారా సందర్భమున ఖాల్సా తహశ్శీలుదారు సా॥ ఇచ్చట లోకల్ ఫండు పాఠశాలను వీక్షించి ఇందు జరుగుచున్న విద్యావిధానమును బాలురను పరీక్షించి, బాలుర ఫలాహారముల నొసంగి వెడలిపోయిరి ఉపాధ్యాయుడున చాల కష్టించుచున్నారనియు మరియొక ఊరును వచ్చిన ఉపాధ్యాయుని నియమించిన విద్యార్థుల సంఖ్య హెచ్చు గలదనియు, శాంతము ఆయన బిల్డింగును వెంటనే కట్టించుటకును లోకల్ ఫండు శాఖాధికారులు యత్నించవలెనని వదిగా అభిప్రాయమును వ్రాసిరి

వీరు దయతో నిచ్చటి గ్రంథాలయమును కూడా శీలకించిరి నిలయ పరిస్థితుల నన్నిటిని తెలిసికొనిరి పాఠశాలకు పుస్తక భాండాగార సంబంధ మెంతయేని శ్రేయస్కరముగ నుండగలదనియు దీనికిని వెంటనే భవననిర్మాణ మొనరింపవలెననియు హెచ్చరించి రు ౫౧ లు విరాళ మొసంగిరి దయామయులగు వీరు ప్రజాభీష్టముల నిర్వర్తించుచు ఉన్నతాధికారముల బడయుచు ఆయురారోగ్యైశ్వర్యంబుల ప్రసాదించుటకు భగవంతు డనుగ్రహించు గాక

ఇటువైపుల గ్రామాదులలో ఆరోగ్యము చక్కగా లేదనిరి వీథులవెంట పెంటపోగులు పేడకుప్పలు మురికి నిరుగాంచి గ్రామ పారిశుద్ధ్యమునకు భంగకరముగ నున్నదని తలచి ఇట్టివానిని గిరించకున్నందులకు పటేలు పట్వారీలకు జుర్మానా విధిచినటుల తెలియుచున్నది ఇకమీదను ప్రతి గ్రామాధికారులు వీథులు చెరువులు, బావులు విషయములో ముఖ్యముగా శ్రద్ధవహించెదరని నమ్మవచ్చును గ్రామముల పరిశుభ్రతకు జనులను హెచ్చరించుచు తగిన కట్టుదిట్టముల చేసెదరు గాక

బూర్గంపాడు

(స్వకీయ లేఖరి)

పులి వేట

పాలవంచ తాలూకా మున్సిఫ్ అగు పండిత రంగరావుగారు బూర్గంపాడును సమీపమందున్న సమస్థానం యిలాకా అరణ్యములో నొక పెద్దపులిని వేటాడి చంపిరి పెద్దపులి దాదాపు యెనిమిది అడుగులన్నర పొడవు కలదు అంధకారమం దొంటరిగా పులిని వేటాడగలిగిన శ్రీ మున్సిఫ్ గారి ధైర్య సాహసములు ప్రశంసనీయములు

నాజిం మర్దుంషుమారి

అలీనవాజ్ గులాం అహమద్ ఖాన్ సా॥ నాజిం మర్దుంషుమారి యచటికి దౌరా వచ్చి జన గణన కార్యముల వీక్షించి వెడలిపోయిరి.

పాఠశాల

పాఠశాలలోని బాలురకు చేతిపనులతో పాటు శారీరక వ్యాయామము కూడా బాగుగానే జరుగుచున్నది

ట్రంకు రోడు

ఇల్లెందునుండి బూర్గంపాడు వరకు నిర్మింపబడుచున్న ట్రంకురోడ్డుకై పది పన్నెండు సంవత్సరములనుండి పని జరుగుచున్నది బహుశా యీ సంవత్సరాంతము వరకు పూర్తియగునని యూహింపబడుచున్నది

మధిర

(స్వకీయ విలేఖరి)

పశువ్యాధి

ఇచట పశువ్యాధి ప్రబలుటచే పశువులు చనిపోవుచున్నవి జిల్లా పశువైద్య డాక్టరుగారు తగు శ్రద్ధ గైకొందురని నమ్ముచున్నాము

బ్యాట్మింటన్ ఖేలనము

మాయూరి టీమునకును కృష్ణా స్టేషన్ [జి ఐ పి] వారికి ఖేలనము జరిగెను ప్రథమమున మా యూరివారు గెలుపొందిరి తరువాత కృష్ణావారు ౫ ఆటలచే గెలుపొందిరి మొత్తముమీద విజయలక్ష్మి కృష్ణావారినే వరించినది.

ఆత్మహత్య

దినదినము మా ప్రాంతములో మహా రోగ పీడితుల సంఖ్య యధికమగుచున్నది డిసెంబరు ౧౬వ తేదిన రాజపుత్ర స్త్రీ సహిత మీ రోగబాధ కోర్వజాలక తన రెండేళ్ల పుత్రుని విడిచి బావిలోబడి మృతినొందెను రక్షకశాఖవారు వచ్చువఱకు బావినుండి తీయలేదు సాయంత్రమయిదు గంటలకు తీయించి దహన సంస్కారము గావించబడెను

విన్నారా?

ప్రతి సంవత్సరమును పశ్చిమదేశ మిలియనుల విలువకల్గు అన్ని సిద్ధముచేసి జపాను దేశము యూరోపు దేశములకు పంపునట.

• • • • •

అమెరికా న్యాయస్థానములందు నిందితులతో గౌరవము గా సంభాషించెదరట

• • • •

చైనా దేశములో ప్రతి నెలకు కనుమ అధికారులు మరణించెదరట.

• • • • •

సముద్రములో ఒక్కి హెందుడు అనబడు పురుగులు వ్యాపించునట

• • • • •

అమెరికా లో జార్జి వాషింగ్టను శిలావిగ్రహము 676 అడుగుల యెత్తు యుండునట

• • • • •

ఇంగ్లాండు 1926 సంవత్సరమున దేవాస్త్రీయన్ దేశము నుండి ఇలాంటి లక్షల కోళ్ళగుడ్లను ఖరీదు చేసినదట

• • • • •

లండను లోగల యొక వైద్యశాలలో వేడించిన సమయము చేయు పంపుల పొడవు మూడు మైళ్ళు గలదట

• • • • •

ప్రపంచములో గల థియేటర్లలో కెల్ల పెద్దదగు న్యూయార్కు లోని థియేటరు వెయ్యి మంది యొకసారి కూర్చుండునదట

• • • • •

న్యూయార్కులో నొకవంతె నను తీసివేయుట కై నూట యేబది వేల టన్నుల యినుము యుక్కు కరిగించి పోయునదట

• • • • •

వెన్నిస్ పట్టణము నలుబది ద్వీపములలో కూడియుండుటచే యీపట్టణములో 4000 వంతెనలు కలవట

• •

ఐస్లాండు దేశములో పోలీసులు కాని జైలుకూడా లేవట

ఒక కాసైన సియ్యరు?

మహాత్ముడే కాని, వల్లభాయి పటేలే కాని చెప్పినది ఒక కాసైనను సియ్యమని రైతులు ప్రతిజ్ఞచేసిరి

కొన్ని దినముల క్రిందట సర్దారు వల్లభాయి పటేలు, కల్యాణ్జీ మొదలగు నాయకులు నిర్బంధించబడుటచేత సూరతు జిల్లా రైతులు ఒక కాన్ఫరెన్సును సమావేశపరచి అందు సర్దారు వల్లభాయి పటేలే కాని, మహాత్మాజీ యే కాని ఆజ్ఞనొసగనంతవరకును తామందరును ఒక కాసైనను సర్కారు పన్ను నొసగమని ప్రతిజ్ఞచేసిరని తెలియుచున్నది.

ఈ వార్త నువిని ఓల్పాడు మామలతుదారు పన్నొసగుటకు రైతులను పీడించుచున్నట్లు తెలియుచున్నది. ఓల్పాడు నుండి పోవుచున్న మొన్నో సైబండ్లను మామలతుదారు ఆటంకపెట్టెను. బార్డోలి తాలూకాలోని ౧౦౦ గ్రామములు ఖాళీయగుచున్నవి. తమ ఆస్తిని తీసికొని రైతులు సంస్థానములోనికి వెళ్ళుచున్నారు. గోధానను గ్రామము పూర్తిగా ఖాళీయైనది. ఓల్పాడు నుండి సంస్థానము చాల దూరమున నుండుటచే, రైతులు మిక్కిలి కష్టములను అనుభవించవలసి వచ్చుచున్నది.

ఆంధ్రోన్నతిపాఠశాల

(శ్రీ వేం రా ల నా శర్మగారు)

మన రాష్ట్రమున ఆంధ్రులకట్టి విద్యా ప్రస్థాపనావశ్యకతను గురించి ప్రముఖులెవరికే తమ యభిప్రాయముల ప్రకటించి చాల కాలమయినది. ఆంధ్ర జాతీయ వికాసమునకును వాఙ్మయాభివృద్ధికిని నిజాం రాష్ట్రము ఆంధ్రభూభాగమునకు కాణాచి యని చెప్పబోవును. ఇప్పటికిని తెలుగు మాట్లాడు వారి సంఖ్య యీ రాష్ట్రమున ఎక్కువగ నున్నది. కొన్ని సంస్థానములందు ఇప్పటికిని తెలుగే రాజభాషగా వాడబడుచున్నది. ఆంధ్రుల కౌర్య ధైర్యములను, విద్యావిలాసములను, శ్రీకృష్ణదేవరాయల ఆంధ్ర భోజులను, రెడ్డి విద్యార్థుల విద్యాగృహములను ఖిలీకృతములైన ఆంధ్ర చరిత్రమును కొన్నాళ్ళ క్రిందట నిరూపించినది ఈ ప్రాంతమే. [illegible] తమతమ యభిప్రాయముల దెలుపుకొనుచున్న ఈ నిజాం రాష్ట్రమున [illegible] ఇట్టి విద్యా ప్రస్థాపనకు ముందంజ వేసి ఆంధ్ర సోదరుల [illegible] తొలగింపవలసి యున్నది. ఇట్టి పాఠశాల యొక్క అవసరమును గాని, ఆవశ్యకతను గాని చెప్పవలసి యుండదు. ఈ విషయమును గురించి విశేషించి పత్రికలలో చర్చించుట, అభిప్రాయముల ప్రకటించుకొనుట, సభలలో తీర్మానించుటయు, పుస్తకముల ప్రచురించుట యిదివరకే జరిగినది. ఇప్పుడు ముఖ్యముగా కార్యరూపమున పెట్టవలయునని అభిప్రాయమున్నది. ఇట్టి ప్రయత్నమునకు అభిప్రాయములతో సంతుష్టి చెందక కార్యసిద్ధికై దీక్ష వహించి రాష్ట్రమున ప్రచారము గావించుచు సాధన సామగ్రి సమకూర్చుటకు మొదలిడి చో ఈ పాఠశాల అవసరము ఎల్లరకును తెల్లమగును. అప్పుడు ఆంధ్రులు దీని ప్రయోజనము గ్రహింతురు. ముందు జరుగబోవు ఆంధ్ర మహాసభయందు సమస్య పరిష్కారము గావించి కార్య పరిణతి గాంచగలరు.

ఆంధ్ర వ్యక్తిత్వమును సంరక్షించుటకు మన రాష్ట్రమున ఏర్పడియున్న అంధ్రులందు భాషా వైశిష్ట్యమును, స్వతంత్ర జీవనావశ్యకతను కల్గింప ఆంధ్రత్వ సిద్ధికై యీ పాఠశాల యొంతయేని ముఖ్యావసరమని గమనింపవలెను. ఈ కార్యము జయప్రదము కావలెనని సంకల్పించవలెను. రాష్ట్రమున దాతలు, విద్యాపోషకులగు ఆంధ్ర సంస్థానాధీశులు పెక్కురు గలరు. ఆంధ్రులలో ఉన్నతోద్యోగులు, వ్యాపారులు, షావుకారులు, జాగీరుదారులు, వకీలులు పలువురు గలరు. వారందరి కార్యమునకు సహాయము చేసినచో సులభసాధ్యము కాగలదు. ఇట్టి ఆంధ్రులందరికిని సంబంధించినది. అందు కలుగు విద్యాభివృద్ధిని కాంక్షించు సమస్త ఆంధ్రులును ఎల్లరును ఈ కార్యసిద్ధికై ధన సహాయము నొసంగినచో సఫలము కాగలదు. ఆంధ్రుల విద్యాభివృద్ధికై అన్ని విధముల సహాయము చేయవలెను. నిజాం రాష్ట్రమున ఆంధ్రుల విద్యా వైభవము మహోన్నతముగా పరిఢవిల్లునటుల ఆంధ్రులందరు దయతో సహాయము చేయవలెనని యభ్యర్థించుచున్నాను.

ఆంధ్ర దేశమున బందరు జాతీయ కళాశాల గుంటూరు శారదా నికేతనము, రాజమహేంద్రవరమున ఆంధ్ర గీర్వాణ విద్యాలయము, మద్రాసునందు అడయారు శ్రమ సంస్థలును, బెంగాలునందు శ్రీ శాంతి నికేతనమును, కాశీయందు హిందూ విశ్వవిద్యాలయము మున్నగునవి ప్రత్యేక విద్యాసంస్థలు పెక్కులు పలుచోట్ల వెలయుచున్నవి. నిజాం రాష్ట్రమున ఆంధ్రుల కిట్టి సంస్థ ఒకటియైనను లేకపోవుట దురదృష్టమనక తప్పదు. మన భాషను, మన దేశమును, మనను దూరము చేయుచున్నది. బుద్ధిమంతులగు మా ఆంధ్రోన్నతి పాఠశాల సంస్థాపనావశ్యకతను అధికృతులు గ్రహించి [illegible] ఈ కార్యమును తమ కర్తవ్యముగా భావించి భాషాభిమానులు ఆంధ్ర కళాశాల ఉద్ధరింపవలెను

గాక ఇట్టి ఆంధ్ర మహావిద్యాలయమును ముఖ్య పట్టణమున స్థాపించుట సర్వజనానుకూలము. దీని స్థాపనమునకు కొన్ని లక్షల రూప్యములను సేకరించి కట్టుదిట్టములు చేర్పరచి సంస్థ నిర్వహింపగలవారు ఇట్టి ప్రయత్నము నారంభించి ఆంధ్రులకు మహోపకారము నొనరించి ఉన్నతాశయముల సఫల పరచెదరు గాక

నల్లని పొగమంచు

డిసెంబరు ౧౭ వ తేదియుదయమున లండను లో నల్లని పొగమంచు ఆకాశమున క్రమ్ముకొనుటచే రాకపోకలకాటంకము గలిగెను. విషవాయువుచే నొకడు చనిపోయెను.

లాఠీప్రయోగముచే సత్యాగ్రహి మరణము

ఈ నెల ౧౩ వ తేదినాడు బొంబాయినందు జరిగిన లాఠీప్రయోగము వలన నొక సత్యాగ్రహికి బలమైన గాయములు తగిలెను. అతడు నిన్న బొంబాయిలోని జె జె హాస్పటలులో స్వర్గస్థుడయ్యెను.

వ్యవసాయము

పరిశ్రమ-టు

వ్యవసాయశాఖ ప్రకటన

వరిసేద్యము గురించి ... చేయబడుచున్నది. ...

ఈ పద్ధతివలన లాభములు

...

ఐర్లాండులో స్వాతంత్ర్య భావము

భారతదేశ స్వాతంత్ర్య సిద్ధికి భారతీయులలో ఐకమత్యము ప్రధానము.

కాంగ్రెసు పాటలు ... ఫలితము ...

సిన్ఫెయిన్ ... యువజనసంఘ ... సభ్యులగు ... గారు ... డబ్లిన్ ... గ్రామము ను ... వారు ... తెల్పిరి —

ఇదివరకటి ఆశ్చర్యకరమగు ... ఐరిష్ ... ఉద్యమము ... బ్రిటిషు ప్రభుత్వము ... జాతీయ ... దేశమునకు ...

భారతదేశము ... భారతదేశము స్వాతంత్ర్యము ... భారతదేశమునకు ...

...

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా (లిమిటెడు)

హెడ్ ఆఫీసు — బొంబాయి ఇండియా యందలి ప్రతి ముఖ్యపట్టణములలో శాఖలుగలవు.

స్థానిక శాఖలు — హైదరాబాదు, సికింద్రాబాదు

కరెంటు డిపాజిట్సు:— లెక్కలు కల్దారు, రూపాయలలోను హాలీ రొక్కముల యందును ప్రారంభింపబడి యున్నవి. చెల్లుబడి మరియు మిత్తి ఇవ్వబడును. ఎవరైనను రెండు నాణెములయందును లెక్కలుంచుకొనవచ్చును. సేవింగు బ్యాంకు డిపాజిట్సు —

లెక్కలు కల్దారు రూపాయలయందును హాలి రొక్కముల యందును ఉండును వడ్డీ నూటికి సంవత్సరమునకు ౨ రూపాయిలివ్వబడును చెల్లుబడి మొత్తము కు సంవత్సరకు నూటికి 4 రూ. వడ్డీ ఎవరైనా రెండు నాణెముల యందును లెక్కలుంచుకొనవచ్చును

స్థిర కాల డిపాజిట్సు —

నిలువ బెట్టుకొను మొత్తములు ఎల్లప్పటికైనను లేక కొంతకాలమునకైనను నుంచునట్టివైనచో ఉంచుకొనబడును. ఇవి రెండు విధముల నాణెముల యందుండవచ్చును. వీని వడ్డీ బాబతులు తెలిసికొనుటకు వ్రాసి తెలుసుకొనవచ్చును

కొన్ను ఎవరి డ్రాఫ్ట్, క్యాష్ క్రెడిట్సు

తగిన జమానతు మీద అందరికి తగిన వడ్డీ ప్రకారమివ్వబడును

... డ్రాఫ్టు టెలిగ్రాఫిక్ ట్రాన్సుఫర్సు నేరుగా హైదరాబాదు నుండి యిచ్చా చేయబడును ... 10 తులముల లేక 5 తులముల బరువు కలిగియున్న వస్తువులు ... ఇవ్వబడును

... ముద్రవేసిన పంపిన పైకమును జమానతులును జాగ్రత్తగానుంచుట కొరకు తీసుకొనబడును. వాని మీద వడ్డీ రాబట్టబడును. ... విధమైన బ్యాంకు కార్యము జరుప బడును

ఆయుర్వేద ఔషధములు ఖద్దరు వస్త్రములు

మావద్ద హిందూ దేశమునందును, విదేశములందును ప్రసిద్ధిగాంచిన ఆయుర్వేద ఫార్మసీల శ్రేష్ఠ ఔషధములు, శుద్ధ ఖద్దరును సరసమైన ధరలకు విక్రయింప బడును

రోగ వివరములు వ్రాసిపంపినచో అనుభవజ్ఞులగు ఆయుర్వేదరత్న డాక్టరు ... గారి సలహా ప్రకారము మందులు పంపుదుము

వివరములకై జవాబు కార్డు వ్రాయవలయును, ఔషధములకై ఆర్డరిచ్చువారు కొంత సొమ్ము అడ్వాన్సుగా పంపవలయును.

బి. ఎస్. శెట్టి అండుకో


... స్టేటు రోడు హైదరాబాదు (దక్కన్)

దక్కన్ హెరాయిల్ (రిజిస్టరుడు)

ఇది దేశీయపత్రికములలో ప్రధమ పేరున్నికగన్న తెలమూను, దీని లాభములను గమనించి విశ్వాసపాత్రులగు డాక్టర్లు వైద్యులును ... దేశ విదేశ ప్రముఖులును, సర్టిఫికేట్లు నొసంగియున్నారు ... ప్రదర్శనములో పతకము బహుమానముగ నొసగబడెను ఈ నూనెయొక్క జనదివాభివృద్ధి గాంచి ఎందరో దీనిని చేయుటకు ప్రయత్నించిరి ఇంకను చేయుచున్నారు కనుక మానూనె కొనునప్పుడు నకిలీ నూనెలనుండి జాగ్రత్త పడుటకు దక్కన్ హెరాయిల్ పేరు ఇరువు స్త్రీలు ... గల ... పటము గల ట్రేడ్‌మార్కును, పరిశీలించవలయును ... నాలుగు బొమ్మల సీసా ప్రకటనల ఖర్చులు గాక ... లభించును

మేనేజరు దక్కన్ హెరాయిల్ కంపెనీ

పురానాహవేలీ వెనుక హైదరాబాదు



మావద్ద హార్మోనియములు క్యామరాలు గడియారములు, గ్రామఫోనులు, రికార్డులు, ఇతర వస్తువులు, ఫోటోగ్రాఫ్ సామానులు మొదలగునవి చౌక ధరలకే లభించును.

బి. జి. చిమల్‌గీకర్ గౌలిగూడెం పుత్లిబౌలి హైదరాబాదు

దాసబోధ

చిత్రపటాలంకృతము 831 పుటలు

శ్రీ శివాజీ చక్రవర్తిగారికి ప్రత్యేకించి మహర్షి శ్రీ సమర్థ రామదాసస్వామి రచించిన మహారాష్ట్ర గ్రంథమునకిది తెలుగు వచనము శ్రీ శివాజి నిత్యము పఠించిన పవిత్రగ్రంథము. ఇందు రాజనీతి, వేదాంతము, లోకజ్ఞానము, పరమాత్మని దర్శించు రీతి, మోక్షము, మున్నగు సర్వాంశములు గలవు ... రానడే, గాంధి, తిలక్ మున్నగు మహాత్ములు ప్రశంసించిన గ్రంథరాజము. మానవ జీవితమునకీ గ్రంథరాజము సర్వవిధముల మార్గదర్శకము గాగలదు. ఇందు లేని అంశములేదు ... గ్రంథమాలలో నిది నాలుగవ కుసుమము. వెల పోస్టేజికాక రు. 4—8—0 లు మాత్రమే. కావలసినవారు తెలుపవలెను. ... కాకతీయ గ్రంథమాల, వరంగల్లు. అని వ్రాయవలెను.

ఈ ప్రాచీనగ్రంథ ... కిన్నడిని ఎవ్వరును ప్రకటించలేదు

వెలువడినది ... గౌలిద్వి పత్రములే.

కృష్ణార్జున సంవాదము

లేక

గయోపాఖ్యానము

ప్రాచీనకవియు తిమ్మరుసుఅల్లుడును

౪ వందల సంవత్సరముల క్రిందటి కవియు

నగు

... దండ్లి గోప ప్రధానిచే ప్రణీతము

ద్విపద కావ్యము

పుటలు— (౮౦) వెల (౦ ౬—౦)

శ్రీ శేషాద్రి రమణ కవులచే పీఠిక వ్రాయబడినది

దొరకుస్థలము—గోలకొండ బుక్ డిపో

షాలిబండ బజారు దక్షిణ హైదరాబాదు

కొళ్లు కుబూలియ్యతులు

నూతన విధముగ మంచికాగితముపై చక్కగా ముద్రించిన కౌళ్లు, కుబూలియ్యతులు విక్రయమునకు సిద్ధముగా నున్నవి వెల ౧౦౦ కి రు 3 లు మాదిరి ప్రతికి అణాబిళ్ల పంపవలెను

గోలకొండ ప్రెస్
హైదరాబాదు

మీకు సౌఖ్యము కావలెనా

ఈ ప్రపంచములో ప్రతి మానవుడును సంతోషమును సుఖముగ నుండవలెనని కోరుకొనుచుండును నిజముగ సౌఖ్యమును పొందవలెనంటే మనము ఆరోగ్యముగా నుండవలెను ఆరోగ్యమున్న...

ఆతంక నిగ్రహ మాత్రలు

వాడుచు వేనవేల ప్రజలు ... సౌఖ్యము ననుభవించుచున్నారు. ఒకసారి వాడి మాదివగా ... వవిదు. 32 మాత్రలుగల బుడ్డి ౧ కి ౧—౦—౦ వివరములకు ఉచితముగా పంప బడు ... చూడుడు

లభించు స్థలము —

ఆతంక నిగ్రహ ఫార్మసీ

... బ్రాడ్వే మద్రాసు,

ఏజంటు — ... విద్యా ...

... కో ...

ఆంధ్ర బుక్కు డిపో

ఆంధ్రదినపత్రిక సంవత్సరము చందా	రూ ౫ ౦ ౦
... పత్రిక చందా ...	... ౦
ఆంధ్రప్రకాశిక సంవత్సరము చందా	రూ ४ ౧ ౦
భారతి సచిత్రమాసపత్రిక సంవత్సరము చందా	3 ౦ ౦
హిందూ ... (ధర్మశాస్త్రము)	రూ 2 ౦ ౦
...	రూ ౧ ౦ ౦
ఆత్మకథ మహాత్మ గాంధిగారి జీవితము	౧ ౦ ౦
... సోమనాథ ... కృతము	౧ 3 ౦

... సమస్త గ్రంథములు దొరుకును పుస్తకములను తెప్పించుకొనువారు ... మనియార్డరు ద్వారా పంపవలయును పుస్తకముల ... జవాబు కొరకు ... వ్రాయవలెను.

నా గౌరీశంకరవర్మ అండుకో

... పెద్దగడియారము దగ్గర

హైదరాబాదు (దక్కన్)

గోలకొండపత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 జి. ఆర్. మూర్తి గొబ్బ్‌స్టాంపు మేకరు గౌలిగూడ

2 నా. శారిశంకరవర్మ రెసిడెన్సీబజారు

౩౦ ధర్మశాస్త్యాచార్యులుగారు భువనగిరి జిన్నల్లగొండ

Printed and Published by G Rama krisna Reddy at Golakonda Power Press Hyderabad Dn. Editor K. BalakrishnaReddy.